ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 132 | పేజీలు: 5 | వెల: రూ.3/- | శనివారం 23 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



కమ్యూనిస్టు యోధుడు
## సురవరం సుధాకర్ రెడ్డి
# అస్తమయం

- వామపక్ష దిగ్గజం సురవరం అస్తమయం
- హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అస్తమయం
- సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ సేవలు
- నల్గొండ నుంచి రెండుసార్లు లోక్‌సభకు ఎన్నిక
- కార్మికులు, రైతుల పక్షాన ఎన్నో ఉద్యమాలు
- ఆయన మృతిపై పలువురు నేతల సంతాపం

2

## కేసీఆర్, హరీష్‌లకు
# హైకోర్టు షాక్



- పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ
- అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం
- హైకోర్టుకు వివరించి ప్రభుత్వం
- విచారణ నాలుగు వారాలకు వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం చుట్టూ రాజకీయ వివాదం మరోసారి తీవ్ర రూపం దాల్చింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ న్యాయ విచారణ జరిపిన సంగతి తెలిసిందే. ఈ కమిషన్ ఇప్పటికే రిపోర్ట్ కూడా సమర్పించింది. అయితే ఈ నివేదికను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దీంతో కేసీఆర్, హరీశ్ రావ్‌లకు ఎదురుదెబ్బ తగిలినట్లయింది. గోదావరి నదిపై నిర్మితమైన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాల్లో ఒకటిగా నిలుస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. అయితే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలు, నాణ్యత సమస్యలు, ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. 2023లో మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగిపోవడం, ఇతర బ్యారేజీల్లో బుంగలు బయటపడడంతో ఈ ఆరోపణలకు బలం చేకూరింది. దీనిపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 2024 మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్ దాదాపు 17 నెలల పాటు విచారణ జరిపి, 655 పేజీల ..మిగతా 2లో



# 25న రాష్ట్ర కేబినెట్ భేటీ

- స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ఖరారు చేసే అవకాశం
- అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నిర్వహణపైనా నిర్ణయం
- కాళేశ్వరం కమిషన్, పంట నష్టపరిహారంపై నిర్ణయం తీసుకొనే అవకాశం



## జనవరి 15కల్లా 'యాదాద్రి' జాతికి అంకితం

- భూ నిర్వాసితురాలికి ఉద్యోగ నియామక పత్రం అందజేస్తున్న భట్టి, కోమటిరెడ్డి, బీఎల్ఆర్
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన
- గ్రీన్ పవర్ ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెడతామని వెల్లడి
- విద్యుత్ కేంద్రం పరిధిలో 500 మంది భూనిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత
- నాడు వై.ఎస్. ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వబట్టే నేడు గిరిజనులకు ఉద్యోగాలు వచ్చాయని వ్యాఖ్య

2

# జైలు నుంచి పరిపాలన అసాధ్యం



- క్రిమినల్ నేతల బిల్లుపై ప్రధాని మోదీ.. అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు
- దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా..బీహార్ పర్యటనలో ప్రధాని మోదీ వెల్లడి

**పాట్నా, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ది చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం ..మిగతా 2లో

# జనవరి 15కల్లా 'యాదాద్రి' జాతికి అంకితం

హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)



యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని వచ్చే ఏడాది జనవరి 15 నాటికి జాతికి అంకితం చేస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికే రెండు యూనిట్లను అందుబాటులోకి తెచ్చామని.. గ్రీన్ పవర్ ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో నిలబెడతామన్నారు. యాదాద్రి విద్యుత్ కేంద్రం పరిధిలో భూములు కోల్పోయిన 500 మందికి ప్రజాభవన్‌లో భట్టి శుక్రవారం ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదన్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టామన్నారు.

'కాంగ్రెస్ అంటేనే కరెంట్... కరెంట్ అంటేనే కాంగ్రెస్'అని వ్యాఖ్యానించారు. వాస్తవానికి యాదాద్రి పవర్ ప్లాంట్‌కు 2022 అక్టోబర్‌లోనే పర్యావరణ అనుమతులపై జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఇచ్చిందని.. అయినా గత ప్రభుత్వ పాలకులు ప్లాంట్ నిర్మాణ పనుల్లో చేసిన జాప్యం వల్ల ప్రాజెక్టుపై తీవ్ర ఆర్థిక భారం పడిందన్నారు. తాము అధికారంలోకి రాగానే తిరిగి పర్యావరణ అనుమతులు తీసుకొచ్చి నిర్మాణ పనుల్లో వేగం పెంచామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1978లోనే జపాన్ సంస్థ మిత్సుబిషి సాంకేతికతను ఉపయోగించి పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తి తీసుకొచ్చామని చెప్పారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తున్నామని భట్టి అన్నారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు, 51 లక్షల మంది పేదలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు అయ్యే రూ. 17 వేల కోట్ల మొత్తాన్ని విద్యుత్ సంస్థలకు ప్రభుత్వమే చెల్లిస్తోందని వివరించారు.

### ఆలస్యం వల్ల ఆర్థిక భారం.. ప్రతి మండలానికీ అంబులెన్స్

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి పవర్ ప్లాంట్ పరిసర గ్రామాల్లోని వారికి విద్య, వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని భట్టి తెలిపారు. ప్రతి మండలానికీ ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. సీసీ రోడ్లు, ఫ్లై ఓవర్లు నిర్మిస్తామని, భూసేకరణకు అవసరమైన నిధులను ఇస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలోనే లక్షలాది మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందాయని భట్టి గుర్తుచేశారు. వారిలో చాలా మంది భూ నిర్వాసితులు ఇప్పుడు ఉద్యోగాలు పొందారన్నారు. జెన్‌కో విధుల్లో ఉండి ప్రాణాలు కోల్పోయిన 159 మంది కుటుంబ సభ్యులకు రెండోసారి కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి, ఉన్నతాధికారులు నవీన్ మిత్తల్, హరీశ్ పాల్గొన్నారు.

# 25న రాష్ట్ర కేబినెట్ భేటీ

హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)

రాష్ట్ర కేబినెట్ సమావేశం ఈ నెల 25వ తేదీ మధ్యా హ్నం 2 గంటల కు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్ని కలు, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, కాళేశ్వరం కమిషన్ నివే దిక తదితర అంశాలపై ప్రధానంగా చర్చ జరగనుంది. అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపై చర్చించి, పంటలు కోల్పోయిన రైతులకు పరిహారం అందించే విషయంపై నిర్ణ యం తీసుకోనున్నట్లు తెలిసింది. యూరియా కొరతపై కూడా చర్చించనున్నట్లు సమా చారం.

ముఖ్యంగా హైకోర్టు తీర్పు మేరకు వచ్చే నెలాఖరు నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున.. ఈ ఎన్నికల తేదీలను మంత్రివర్గం ఖరారు చేసే అవ కాశం ఉంది. శనివారం జరిగే కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో వెల్లడయ్యే అభిప్రాయాలకు అనుగుణంగా కేబినెట్‌లో స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తేదీలు కూడా ఈ సమావే శంలోనే ఖరారు కానున్నాయి. ఈ నెల 29 నుంచి లేదంటే సెప్టెంబర్ మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ సమావేశాలు వారం పాటు నిర్వహిస్తారని, కాళేశ్వరం ప్రాజెక్టు పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశాలే ఎజెండాగా సమావేశా లు ఉంటాయని తెలిసింది. ఘోష్ కమిషన్ నివేదికపై తీసుకోవాల్సిన చర్యలు, హైకోర్టు లో కౌంటర్ దాఖలుపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

# అసమర్థ పాలనతో అనేక సమస్యలు

హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం) మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు-కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు-, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు.పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు.

# ఆన్‌లైన్ గేమ్స్ నిషేధ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం) ఆన్‌లైన్ గేమ్స్‌ని నిషేధిస్తూ పార్లమెంట్ ఆమోదించిన బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టరూపంలోకి వచ్చింది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ యాప్‌లన్నిటినీ ఈ చట్టం నిషేధించింది. ఈ మనీ గేమింగ్‌లను ప్రమోట్ చేసిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా విధించడానికి చట్టం అవకాశం కల్పిస్తోంది. అటువంటి ప్లాట్‌ఫారాల తరఫున ప్రచారం చేసిన వారికి సైతం 2 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు, 2025ని రాజ్యసభ గురువారం 26 నిమిషాల్లో ఆమోదించగా అంతకుముందు రోజు లోక్‌సభ కేవలం 7 నిమిషాలలో ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించింది.

# నేడు రాజేంద్రనగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, ఆగస్టు 22(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని ఉప్పరపల్లి విద్యుత్ ఫైటర్ పరిధిలో గణేష్ ప్రతిమల ఊరేగింపు సందర్భంగా ఏర్పడనున్న విద్యుత్తు తీగల %అబ% సరి చేయటానికి ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు, రాజేంద్రనగర్ విద్యుత్ పీటర్ పరిధిలో 11 గంటల నుండి 12 గంటల వరకు, ఐ సి ఏ ఆర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 1:00 వరకు, గ్రే



హ్యాండ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు, రాజేంద్రనగర్ ఐసిఆర్ విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు, మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, ప్రెస్టేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ లెవెన్ కె.వి నిర్వాణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



# కేసీఆర్, హరీష్‌లకు హైకోర్టు షాక్

మొదటి పేజీ తరువాయి...

నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, అధికార దుర్వినియోగం, చట్టవిరుద్ధ చర్యలకు ప్రధానంగా కేసీఆర్, హరీష్ రావు, నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ బాధ్యులని కమిషన్ పేర్కొన్నట్లు సమాచారం. నివేదికలో కేసీఆర్ పేరు 32 సార్లు, హరీష్ రావు పేరు 19 సార్లు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ నివేదికను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించినప్పటికీ, పూర్తి నివేదికను బహిర్గతం చేయకుండా 60 పేజీల సారాంశాన్ని మాత్రమే అసెంబ్లీలో చర్చకు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను చట్టవిరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగమని ఆరోపిస్తూ కేసీఆర్, హరీష్ రావు ఆగస్టు 19న తెలంగాణ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నివేదికను రద్దు చేయాలని, దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలని వారు కోర్టును కోరారు. కమిషన్ విచారణలో తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని, క్రాస్ ఎగ్జామినేషన్ లేకుండానే తమను దోషులుగా నిర్ధారించారని వారు ఆరోపించారు. అదనంగా, పూర్తి నివేదికను తమకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, సర్కారు నిరాకరించినట్లు వారు పేర్కొన్నారు.

ఆగస్టు 21న హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. కేసీఆర్ తరపున సీనియర్ కౌన్సిల్ సుందరం శేషాద్రి నాయుడు, ఘోష్ కమిషన్ తరపున నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ వాదించారు. కమిషన్ నివేదిక ఇంకా పబ్లిక్ డొమైన్‌లోకి రాలేదని, దానిని అసెంబ్లీలో చర్చించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం వాదించింది. కేసీఆర్, హరీష్ రావు ఎమ్మెల్యేలుగా ఉన్నందున, అసెంబ్లీ చర్చ తర్వాతే ఏవైనా చర్యలు తీసుకోవడం సముచితమని స్పష్టం చేసింది.

హైకోర్టు ఈ విషయంలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి నిరాకరించింది. ప్రభుత్వం పూర్తిస్థాయి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. నివేదికపై అసెంబ్లీలో చర్చ జరిగిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేయడంతో, ఈ అంశం రాష్ట్ర శాసనసభలో తీవ్ర చర్చకు దారితీసే అవకాశం ఉంది.



# జైలు నుంచి పరిపాలన అసాధ్యం

మొదటి పేజీ తరువాయి...

తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.



# కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి అస్తమయం

హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)

సీపీఐ దిగ్గజనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో అనారోగ్యంతో కొన్నిరోజులుగా చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉండవెల్లి మండలం కంచుపాడులో 1942 మార్చి 25న సుధాకర్‌రెడ్డి జన్మించారు. సుధాకర్‌రెడ్డి 1974లో విజయలక్ష్మిని వివాహం చేసున్నారు. వారికి ఇద్దరు కుమారులు నిఖిల్, కపిల్ ఉన్నారు.

1998, 2004 లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ స్థానం ఎంపీగా నుంచి ఎన్నికయ్యారు. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలోనూ పాల్గొన్నారు. కర్నూలులోని ఉస్మానియా కళాశాల నుంచి బీఏ చేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ పట్టా పొందారు.

### గాంధీ ఆసుపత్రికి సురవరం శరీరం దానం..

గచ్చిబౌలిలో సురవరం మృతిచెందిన కేర్ ఆసుపత్రిలో ఆయన సతీమణి విజయలక్ష్మిని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా పరామర్శించారు. ఆయన వెంటన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఉన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి ఇద్దరు కుమారుల్లో ఒకరు (నిఖిల్) అమెరికాలో ఉంటున్నారు. ఈరోజు (శనివారం) రాత్రికి హైదరాబాద్ చేరుకోనున్నారు. అప్పటివరకు కేర్ ఆసుపత్రిలోని మార్చురిలో ఆయన పార్థివదేహాన్ని ఉంచనున్నారు. అభిమానుల సందర్శనార్థం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 నుంచి 3 గంటల వరకు ఉంచనున్నారు. అనంతరం సీపీఐ కార్యాలయం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ర్యాలీగా వెళ్లి సురవరం భౌతికకాయాన్ని గాంధీ ఆసుపత్రికి దానం చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### పాఠశాల స్థాయి నుంచే పోరాటం..

1968లో ఎల్ఎల్ఎమ్‌లో చేరినప్పటికీ విద్యార్థి నాయకుడిగా కొనసాగడంతో దాన్ని పూర్తి చేయలేకపోయారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1957లో కర్నూలులో చదువుతున్న సమయంలో పాఠశాలల్లో బ్లాక్ బోర్డ్స్, చాక్‌పీస్, ప్రాథమిక అవసరాల కోసం ఆయన ఆందోళన చేపట్టారు. ఇది కర్నూలులోని అన్ని పాఠశాలలకు విస్తరించి ఉద్యమంగా మారింది. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ 62రోజుల పాటు చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు.

### రాజకీయ పదవులు

1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో నల్గొండ పార్లమెంట్ నుంచి 12వ లోక్ సభకు ఎన్నికయ్యారు.

# మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పార్క్‌లో నేచర్ క్యాంప్





నార్సింగి, ఆగస్టు22(ప్రభాత ఉదయం)నగర శివారు మంచిరేవులలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫారెస్ట్ ట్రెక్ పార్క్ లో నేచర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 24వ తేదీ (శనివారం ) ఫారెస్ట్ ట్రెక్ పార్క్ లో సాయంత్రం 5 గంటల నుండి ఆదివారం ఉదయం 10 గంటల వరకు నేచర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు, ఇందులో టీం బిల్డింగ్ (బృంద నిర్మాణం), టెంట్ పిచింగ్ (ఒక గుడారాన్ని వేయడం), నోక్టర్నల్ వాక్ (రాత్రి పూట అడవిలో నడక), నైట్ క్యాంపింగ్, క్యాంప్ ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ వంటి కార్యక్రమాలు ఉంటాయి, వారికి సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఉదయం బ్రేక్ ఫాస్ట్ కూడా అందిస్తారు.అలాగే ఈనెల 24వ తేదీ (ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9.30 గంటల వరకు) ఫారెస్ట్ ట్రెక్ పార్క్ నందు "బర్డ్ వాక్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి పిల్లలు పెద్దలు అందరూ ఆహ్వానితులేనని, పాల్గొనే వారు పక్షుల జాతులను గుర్తించడం, పక్షులు ఏ రకమైన వాతావరణంలో మరియు ఏ రకమైన వృక్షాలలో గూళ్ళు కడతాయి అనేది తెలుసుకోవచ్చు, పక్షుల ఆహారపు అలవాట్ల గురించి, పక్షులు ఎలా ఎగురుతాయి, వాటి సామాజిక ప్రవర్తనలు ఎలా ఉంటాయో మా యొక్క పక్షి నిపుణులు , నేచురలిస్ట్ లు వచ్చిన వారికి పక్షులను చూపిస్తూ క్షుణ్ణంగా వివరిస్తారని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎకో టూరిజం రంజిత్ నాయక్ తెలిపారు.ఈ "నేచర్ క్యాంప్" "బర్డ్ వాక్" కార్యక్రమాలలో పాల్గొనాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 73823 07476 లేదా 94935 49399 నెంబర్ లను సంప్రదించాలని వారు కోరారు.

## ఆస్తి పన్ను వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి**



రెవెన్యూ సిబ్బంది తో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి

బుద్వేల్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం): ఆస్తి పన్ను వసూలు పై దృష్టి పెట్టి అగస్టు నెలకు జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయం ఇచ్చిన రూ. 9 కోట్ల టార్గెట్ ను చేరుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయ ంలో రెవెన్యూ విభాగం ఏఎంసీ లు జయప్రకాశ్, నిర్మల తో పాటు టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్ల తో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి నెల రూ. 9 కోట్ల ఆస్తి పన్ను టార్గెట్ గా చేసుకుని వసూలు చేయాలన్నారు. ఆస్తి పన్ను చెల్లించే విషయంలో ప్రజలలో అవగాహన కల్పిం చాలన్నారు. కార్యాలయంతో పాటు వార్డు కార్యాలయాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను చెల్లించాల్సిన సంస్థలు, వాణిజ్య కార్యాలయాలు, నివాసాల వద్దకు వెళ్లి వారి నుంచి అస్తి పన్ను వసూలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆస్తి పన్ను వసూలు పై ఎవరు నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు.



వీధి దీపాలను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు రగడంపల్లి శ్రావణ్

## పీడీపీ నుంచి పత్తికుంట వరకు వీధి దీపాలు ఏర్పాటు

బుద్వేల్, ఆగస్టు 22(ప్రభాత ఉదయం): వినాయక నవరాత్రులు, నిమజ్జనోత్సవాల నేపథ్యంలో పీడీపీ చౌరస్తా నుంచి హనుమాన్ నగర్ పత్తికుంట వరకు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన వీధి దీపాలను కాంగ్రెస్ నాయకులు రగడంపల్లి శ్రావణ్ ప్రారంభించారు. శుక్రవారం సగం ప్రాంతం వరకు వీధి దీపాలు వెలుగేటట్లు పనులు చేశారని, మిగతావి శని ,ఆది వారాలలో వెలిగేటట్లు చూస్తారన్నారు. పీడీపీ నుంచి హిమాయత్ సాగర్ వరకు గల రేడియల్ రోడ్డు లో రోడ్డు మధ్య డివైడర్ కడుతున్న నేపథ్యంలో గత చాలా కాలంగా వీధి దీపాలు వెలుగడం లేదన్నారు. వినాయక నవరాత్రుల నేపథ్యంలో తాత్కాలికంగా వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఎలక్ట్రికల్ విభాగం ఈఈ సతీష్ రెడ్డి, నాయకులు బొక్క ప్రభాకర్ రెడ్డి , నందిగామ నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినాయక నిమజ్జనోత్సవాలపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ వై శ్రీధర్

## పత్తికుంట, పల్లెచెరువుల వద్ద మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : వై.శ్రీధర్

బుద్వేల్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం) వినాయక నిమజ్జనోత్సవాలకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తి కుంట, పల్లెచెరువు ల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వైశ్రీధర్ కోరారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్నాహాక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పత్తికుంట, పల్లెచెరువు లలో వందల సంఖ్యలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తారని, ఆ చెరువుల వద్ద మొదటి రోజు నుంచే అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలన్నారు. వీధి దీపాలు, పారిశుధ్యం, క్రేన్ సైకర్యం, మంచినీటి సౌకర్యం, పోలీస్ బందోబస్తు తదితర విషయాలపై అన్ని శాఖల ఆదికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. గత సంవత్సరం కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి

బుద్వేల్, ఆగస్టు 22(ప్రభాత ఉదయం) : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు శుక్రవారం ఉదయం దుర్మరణం చెందాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... శాస్త్రీపురం కు చెందిన అర్బాజ్ (22) శుక్రవారం ఉదయం శంషాబాద్ నుంచి ఆరాంఘర్ కు వెళ్లే మార్గంలో తన ద్విచక్ర వాహనం టీఎస్ 07 జేకే 1240 పై ప్రయాణిస్తున్నాడు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ముఖ ద్వారం సమీపంలో ముందుగా వెళుతున్న టీఎస్ 52 ఈ 3299 నెంబర్ లారీ ని ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించాడు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి లారీ చక్రాల క్రింద పడ్డ అర్బాజ్ పడిపోయాడు. తలకు బలమైన గాయాలు కావడంతో ఆర్బాజ్ అక్కడిక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





కె మురళీకృష్ణను సన్మానిస్తున్న చిన్న నాటి మిత్రులు.. మురళీకృష్ణ తో వనం నరసింహ

## ఏ ఎస్ ఐగా పదోన్నతి పొందిన చిన్ననాటి మిత్రుడు కె మురళీకృష్ణకు సన్మానం

బుద్వేల్ ఆగస్టు 22(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ శాంతినగర్ కు చెందిన కె మురళీ క్రిష్ణ పోలీస్ శాఖ లో ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందడంతో శుక్రవారం ఆయన చిన్ననాటి మిత్రులు మురళీకృష్ణ ను కలసి సన్మానించారు. తమతో చదువుకున్న మురళీక్రిష్ణ ఏఎస్ఐ గా పదోన్నతి సాదించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కష్టపడి పోలీస్ శాఖ లో చేరి ఏ ఎస్ ఐ గా ఉద్యోగం సంపాదించిన మురళీకృష్ణ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనం నర్సింహ్మా, పాల్వాయి శ్రీనివాస్, కె. రామక్రిష్ణ రాజు, బి. మధు సూదన్, పి.శ్రీరామచంద్రుడు, పి.రమేశ్, ఎస్ రాజ్ కుమార్, అంతిరెడ్డి, జి. శ్రీనివాస్, శేఖర్, సుగుణాకర్, పి.రాజు, సంపత్ కుమార్ లు ఉన్నారు.



శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా శ్రీను నాయక్ ను సన్మానిస్తున్న పడమటి శ్రీధర్ రెడ్డి

## ప్రధానోపాధ్యాయులకు సన్మానం

బుద్వేల్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం) : శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాద్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన భూక్యా శ్రీను నాయక్ ను శుక్రవారం పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి సన్మానించారు. భూక్య శ్రీను నాయక్ సూర్యపేట జిల్లా కోదాడ నుంచి బదిలీపై వచ్చారు. గతంలో ప్రధానోపాద్యాయులుగా పనిచేసిన కిషన్ నాయక్ పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో వచ్చిన భూక్యా శ్రీను నాయక్ పాఠశాల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరళమ్మ, డాక్టర్ రూపాదేవి, సుదర్శన్, వెంకటయ్య, ఉదయలక్ష్మి, సుదాకర్, సురేశ్, జంగయ్య, కరుణాకర్, మె గులయ్య, రాజమహేందర్ రెడ్డి , పరమేశ్, ప్రమీద, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



కర్ర పూజ లో పాల్గొన్న మార్కండేయ నగర్ బస్తీ పెద్దలు

## గణేశ్ మండపానికి కర్ర పూజ చేసిన విడెం రమేశ్

బుద్వేల్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం): ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే గణేశ నవరాత్రి ఉత్సవాలను ఈ సంవత్సరం కూడా గణంగా నిర్వహిస్తామని మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విడెం రమేశ్, ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్ లు అన్నారు. గణేశ్ మండపం ఆవరణలో శుక్రవారం కర్ర పూజ నిర్వహించారు. గణేశ్ నవ రాత్రి ఉత్సవాలు నిర్వహించే మండపం ఆవరణలో కర్ర పూజలు చేసి పనులు ప్రారంభించడం జరుగుతుం దన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి బస్తీ పెద్దలు, యువకులు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు గద్దె క్రిష్ణ, సూర్యనారాయణ, సత్యనారాయణ, వర్కాల చందు. గోపాల్. కె. శ్యామ్ కుమార్, యాదగిరి, భాస్కర్, మల్లెష్, యు. సురేశ్, గంజి దనుంజయ, గంజి చిన్న, ప్రభాకర్, విజయ్ యాదవ్, చిన్న, శివ. వాసు, కాలరాజు, లాలీప్ యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బుర్ర రాము గౌడ్, హేమ సుదర్శన్ జిల్లోజు తదితరులు

## రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు రైతులకు యూరియ అందించడంలో విఫలం

బుద్వేల్, ఆగస్టు 22(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ క్షేమంగా ఉండాలన్నదే ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలోని ప్రధాన ఆకాంక్ష అని నేడు దానికి విరుద్ధంగా పాలన సాగుతుందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు బుర్ర రాములు గౌడ్, హేమ జిల్లోజు సుదర్శన్ లు ఆరోపించారు. కానీ రాష్ట్రంలో జరుగుతున్నది ఏమిటి? యూరియా కోసం రైతుల పడిగాపులు. పెద్ద పెద్ద క్యూ లైన్లు. తోపులాటలు, తొక్కిసలాటలు, పోలీసుల కాపలాలు, తెల్లవారక ముందు నుంచే వరుసలో నిల్చోవడం, నిలబడే సత్తువ లేక తమ బదులుగా చెప్పులను పెట్టడం...ఒకటేమిటి..చూసేవారికి కడుపు తరుక్కుపోతోంది అన్నారు . శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, యూరియా కోసం జడి వానలో తడుస్తూ నిల్చోవాల్సి రావడం అన్నింటికన్నా దారుణం అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు. వర్షాకాలం, రబీ సీజన్ సమయంలో యూరియా అత్యవసరం అవుతుంది కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియాను అందించడంలో విఫలం అయిందన్నారు.

రాష్ట్రానికి 8.30 మెట్రిక్ లక్షల టన్నుల యూరియా కేటాయించబడింది కానీ ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందచేశారని ఆరోపించారు.

రైతులు రోడ్లమీద గంటల తరబడి నిరసనలు తెలుపుతూ యూరియా కోసం నాన్న అవస్థలు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు.

యూరియా సమస్య ఉంది అని తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలో పార్లమెంట్లో నిరసన తెలిపింది కానీ ఇక్కడ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాత్రం యూరియా కొరత లేదు రోడ్లపైకి వచ్చే వారందరూ రైతులు కాదు రాజకీయం కోసం వారందరూ రోడ్లపైకి వస్తున్నారని అనడం సిగ్గుచేటన్నారు.

ప్రభుత్వ పెద్దల అండతో కొందరు బడా వ్యాపారస్తులు బ్లాక్ మార్కెట్లో యూరియాను అమ్ముతున్నారని, వారిని కట్టడి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు.ఇప్పటికైనా రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేసి మరి సమస్యలను తీర్చాలి లేదంటే రైతుల పక్షాన నిలబడి ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.రైతులు రోడ్లమీద నిలబడి నిరసన తెలుపుతూ ఉంటే ముఖ్యమంత్రి ఢిల్లీలో చెక్కర్లు కొడుతూ తన పదవిని కాపాడుకొనే పనిలో నిమగ్నమయ్యారని దుయ్యబట్టారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి రైతులకు న్యాయం చేయకపోతే నిన్ను ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించాలని రైతులు పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారికి ఆమ్ ఆద్మీ పార్టీ అండగా ఉంటుందన్నారు.యూరియా అందకపోతే పంటలు ఎదగవు మరియు దిగుబడి రాదు దీంతో రైతులు అప్పులపాలై ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే యూరియాను సరఫరా చేసి రైతు ఆత్మహత్యలను నివారించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు ఢిల్లీ చుట్టూ తిరగడం కాదు పల్లెల్లో తిరిగి రైతు సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలబడాలని , మళ్లీ పాత రోజులు తీసుకొస్తాం అంటే ఇదేనా మీరు తీసుకొచ్చిన పాత రోజులు ఖబర్దార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు న్యాయం చేయని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

ప్రపంచంలో రైతును ఏడిపించిన ఏ ప్రభుత్వం కూడా నిలబడలేదు కాబట్టి వెంటనే రైతులకు న్యాయం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మామిడి శెట్టి శివాజీ, దర్శనం రమేష్, బత్తిని తిరుపతయ్య పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తాం:

**దిసిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు**

మణికొండ,ఆగస్టు22(ప్రభాత ఉదయం)మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని

దిసిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు అన్నారు.గతవారం తీవ్రంగా వర్షాలు కురిశాయన్నారు.అందుకు తగ్గట్టు డ్రైనేజ్ నీటి సమస్య తీవ్రమైందన్నారు.దీంతో స్థానికులు నానా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవడం కూడా సర్వసాధారణ విషయమైందన్నారు.స్థానికంగా ప్రఖ్యాతిగాంచిన శివాలయం ప్రహరీగోడ పటిష్టమైన స్థాయిలో లేకపోవడం వలన అది కాస్తా కూలడం పరిణామంగా 4 ఇండ్లు నేలమట్టం కావడం,అట్టి కుటుంబీకులు కట్టు బట్టలతో బయట పడడం,వారికి ప్రభుత్వ పరంగా ఏమైనా సహాయ సహకారాలు అందావా,లేవా అని ప్రశ్నించారు.ప్రహరీగోడ కూలడంపై ఆలయ నిర్వాహకులు చేపట్టిన చర్యలు ఏంటో అని,సంబంధిత ఎండోమెంట్ అధికారులు తెలుసుకున్నారా అని మండిపడ్డారు. నిమ్మకునీరెత్తిన్నట్టు విధానాన్ని పాటించారా,ఈ మేరకు ఉన్నత స్థాయి అధికారులు చేపట్టిన చర్యలు ఏంటో వివరముగా ప్రజలకు తెలుపాలని,ఈ విషయమై ఆలయ నిర్వాహకులకు మున్సిపల్ అధికారులు ఏమైనా నోటీసులు జారీచేశారా అని ప్రశ్నించారు.చిత్రపురి కాలనీ కైరోస్ స్కూలు ప్రక్కన గల పెద్ద గోడ కూలడం,అందుకు అధికారుల ప్రతి స్పందన ఏంటో చెప్పాలన్నారు.సంబంధిత కమిటీ వారికి మున్సిపల్ అధికారులు ఏమైనా నోటీసులు జారీచేశారని తెలిపారు.ఇకపోతే ఆ ప్రక్కనే ప్రధాన రోడ్డు వారగా ఉన్న పెద్ద గోడ కూడా ఒక వైపుకు ఒరిగి ఉండి పటిస్టంగా లేనందు వలన ఎప్పుడైనా కూలవచ్చని స్థానికులు భయాందోళనలకు గురవుతూ తెలియజేశారు.అందుకు గాను తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,లేని ఎడల అనుకోని ప్రమాదం జరగవచ్చని,స్థానికులు వాపోతూ ప్రజా సంక్షేమ కోరి అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని,తదితర అన్ని విషయాలు సవివరముగా ప్రజలకు తెలియపరచాలని అన్నారు.సంబంధిత విషయాలపై చట్ట పరిధి ప్రకారం వివరాలు సేకరించే నిమిత్తం దరఖాస్తు కూడా దాఖలు చేయడం జరిగిందని తెలిపారు.

# కట్టంగూరులో ఆఫ్-గ్రిడ్ సోలార్ సిస్టం ప్రారంభం




**సీజీఎంలు రైతులకు అన్ని రకాల సౌకర్యాలను అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు..**

**కృషి వికాస్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిరుద్యోగ యువతకు మేలుచేస్తుంది..**

**సోలార్ పవర్ సిస్టం ద్వారా ఇవి వాహనాలకు మేలు కలుగుతుంది..**

**తెలంగాణ నాబార్డ్ సీజీఎం బి.ఉదయ్ భాస్కర్**

నల్గొండ జిల్లా,ఆగస్టు22(ప్రభాత ఉదయం)కట్టంగూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్పిఓ)తరపున అయిటిపాములలో నిర్వహిస్తున్న ఇవి ఛార్జింగ్ స్టేషన్,ఆఫ్-గ్రిడ్ సోలార్ సిస్టం,లను శుక్రవారం తెలంగాణ నాబార్డ్ సీజీఎం బి.ఉదయ్ భాస్కర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన,ఎఫ్పిఓలో జరుగుతున్న అన్ని రకాల కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీజీఎం మాట్లాడుతూ...మన రాష్ట్రవ్యాప్తంగా సీజీఎంలు రైతులకు అన్ని రకాల సౌకర్యాలను అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.కట్టంగూరు ఎఫ్పిఓ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభించబోయే కృషి వికాస్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిరుద్యోగ యువతకు మేలుచేస్తుంది.సోలార్ పవర్ సిస్టం ద్వారా ఇవి వాహనాలకు పెద్దఎత్తున మేలు కలుగుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాణదార ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొని,రైతులకు డైరెక్ట్ సీడ్ రైస్ (డి.ఎస్.ఆర్)పద్ధతిపై సూచనలు అందించారు.వారు రాబోయే రబీ సీజన్లో 100 ఎకరాల వరి సాగు కోసం అవసరమైన మిషన్లను ఉచితంగా సేవలు అందజేస్తామని తెలిపారు.ఆరుతడి పంటలతో సాంప్రదాయ సాగుతో పోలిస్తే 3-5 క్వింటాళ్ల వరకు అదనపు దిగుబడి వచ్చే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్,నాబార్డ్ సభ్యులు,కట్టంగూరు ఎఫ్పిఓ చైర్మన్ సైదమ్మ,డైరెక్టర్స్,అడ్వైజర్ నంద్యాల నరసింహారెడ్డి,ఐఆర్డీఎస్ రమేష్,సీఈఓ రమేష్, స్వచ్ఛశక్తి సుధాకర్,కోనం ఫౌండేషన్ నరేష్%ఢ%స్టాఫ్, స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని: జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి

**నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం**




గణేష్ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

చార్మినార్, ఆగస్టు 22(ప్రభాత ఉదయం) హిందువులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జీహెచ్ఎంసి సౌత్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఉదయం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పలు విభాగాల అధికారులతో కలిసి మలక్ పేట్, సంతోష్ నగర్, చాంద్రాయణ గుట్ట, ఫలక్ నుమా, చార్మినార్ సర్కిళ్ల పరిధిలోని సంతోష్ నగర్,ఐ ఎస్ సదన్, మాదన్న పేట్, సైదాబాద్, మలక్ పేట్ ప్రాంతాలతో పాటు శాలిబండ లాల్ దర్వాజా ఛత్రినాక, కందికల్ గేట్, చాంద్రాయణ గుట్ట, బార్కస్, గుర్రం చెరువు, బాలాపూర్ ప్రాంతాల్లో పర్యటించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తేలేత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జీ హెచ్ యం సీ చార్మినార్ జోన్ జోనల్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రాజెక్ట్స్, అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పై అధికారులతో ఆరా తీశారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రధాన రోడ్లలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తేలేత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులతో ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు సూచించామన్నారు. గణపతి విగ్రహాలు తరలించే క్రమంలో ప్రధాన రోడ్లపై సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుద్ధ నిర్వాణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలన్నారు. గణేష్ ప్రధాన శోభయాత్ర కొనసాగే బాలాపూర్ నుంచి చాంద్రాయణ గుట్ట, కందికల్ గేట్, ఛత్రినాక, లాల్ దర్వాజా, ఫలక్ నుమా,శాలిబండ చార్మినార్, పత్తార్ గట్టి, మదీనా, నయా పుల్ వరకు ప్రధాన ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా చెట్ల కొమ్మల తొలగింపు, వీధి దీపాల మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ పర్యటనలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, మలక్ పేట్, సంతోష్ నగర్, చాంద్రాయణ గుట్ట సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు ఇంకేషఫ్ అలీ, మంగ తయారు, సురేందర్, ప్రాజెక్ట్స్, ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

# విద్యా స్ఫూర్తి ప్రదాత బహదూర్ రాజా వెంకటరామిరెడ్డి: ఎమ్మెల్యే జిఎంఆర్



రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోటలో ఘనంగా రాజు బహుదూర్ వెంకట్ రామ్ రెడ్డి జయంతి**

కొత్తకోట, ఆగస్టు22 ( ప్రభాత ఉదయం) విద్య స్ఫూర్తి ప్రదాత రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి అని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోల్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారంకొత్తకోట పట్టణంలో రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నిజాం నవాబు కాలంలో కోత్వాలుగా పనిచేసిన రాజ్ బహుదూర్ వెంకట్రాంరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... మహిళలు విద్యావంతులైతే కుటుంబం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశయంతో మహిళ విద్యాభివృద్ధికి పునాదులు వేసిన రాజ బహుదూర్ వెంకట్రాంరెడ్డి ఆశయాల కోసం ముందుకు సాగాలన్నారు.వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని రాయిని పేటలో జన్మించిన మహనీయుడైన సంఘ సంస్కర్త రాజ బహుదూర్ వెంకట్రాంరెడ్డి ఈ గడ్డపై పుట్టడం ఎంతో పుణ్యమని ఆయన చేసిన సేవలు కొని ఆడారు. ఆయన స్వాతంత్రం రాకముందు పేద విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్ నిర్మించి విద్యకు ప్రార్ధన ఇచ్చి నిరుపేదల కుటుంబాలను ఆదుకున్నాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు.



రాయపేట గ్రామ స్టేజి వద్ద వెంకటరామిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించిన నాయకులు

## ఘనంగా రాజబాబు వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలు



రాజబాబు వెంకట్రాంరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీనియర్ నాయకులు ఎం భీమ్ రెడ్డి

కొత్తకోట, ఆగస్టు22 ( ప్రభాత ఉదయం)రాజ బహదూర్ వెంకట్రాం రెడ్డి జన్మస్థలం కొత్తకోట మండలం రాణి పేట గ్రామం నేషనల్ హైవేపై ఉన్న విగ్రహానికి మూలమల్ల భీమ్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం మధ్యాహ్నం వనపర్తి జిల్లా కేంద్రం, వనపర్తి జిల్లా రెడ్డి సేవాసం అధ్యక్షులు తల కంటి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నాగవరం శివారులో వడ్డీ రాంరెడ్డి కాలనీ,రెడ్డి కళ్యాణమండపంలో జరిగిన రాజా బహద్దూర్ వెంకట్రామారెడ్డి 157వ జయంతి, సందర్భంగా రాజా బహద్దూర్ వెంకట్రామారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు (ప్రశంస పత్రం ) సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. సేవాసమితికి సహకరించిన పెద్దలని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా రెడ్డి సేవాసమితి అధ్యక్షుడు తలకంటి నారాయణ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి మేఘారెడ్డి , రిటైర్డ్ ఉపాధ్యాయుడు,తెలుగు పండిత్ కే.నారాయణ రెడ్డి ,పెద్దలు రామకృష్ణాపురం భీంరెడ్డి , దాడి యోగా రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు తూము ఇంద్రసేనా రెడ్డి , నల్లమద్ది సురేందర్ రెడ్డి ,పామిరెడ్డిపల్లి మన్యపురెడ్డి ,వనపర్తి 29వ వార్డ్ మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి ,పీ.ఈ.టీ సుధీర్ కుమార్ రెడ్డి ,లలితా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మిరాసిపల్లి రామకృష్ణారెడ్డి ,రావూస్ కళాశాల కరస్పాండెంట్ అమరేందర్ రెడ్డి ,రిటైర్డ్ టీచర్స్ కే.శేషిరెడ్డి ,ఎద్దుల రంగారెడ్డి ,కొత్తకోట మోహన్ రెడ్డి ,సాకల్ పల్లి అరవింద్ రెడ్డి ,ఏదుట్ల తిరుపతి రెడ్డి , కార్యక్రమంలో పెద్ద ఎత్తున రెడ్డి సేవా సమితి నాయకులు,మహిళలు,యువతీ,యువకులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో రాజ్య బహదూర్ వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

# రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డిది చేతగాని పాలన

**రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**చేయాల్సింది అరెస్టులు కాదు..సమస్యల పరిష్కారం**

**కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే..**

**అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని కాంగ్రెస్ యత్నం..**

**ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం**

రాజేంద్రనగర్,ఆగస్టు22( ప్రభాత ఉదయం) రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారనిరాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు గ్రేటర్ హైదరాబాద్ ప్రజా సమస్యలపై సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,మద్దతుదారులు"సేవ్ హైదరాబాద్"బ్యానర్‌తో తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించడానికి ప్రయత్నించడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.తోకల శ్రీనివాస్ రెడ్డిని ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకపడ్డారు.అరెస్ట్ చేసిన నాయకులు,కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.చేయాల్సింది అరెస్టులు కాదు..సమస్యలు పరిష్కారం అని ప్రభుత్వాన్ని కోరారు.నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజా క్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమని హెచ్చరించారు.పాలన చేతకాని దద్దమ్మ రేవంత్‌రెడ్డి.. మాటలు తప్ప చేతల్లో చూపడం లేదని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.ఇది ప్రజా సమస్యలపై ప్రశ్నించకుండా అణగదొక్కే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని మండిపడ్డారు.జీహెచ్ఎంసీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది.రోడ్లు గోతులమయం,ట్రాఫిక్ నియంత్రణ శూన్యం,చెత్త వాసనతో కాలనీలు జీవనానికి నరకం అయ్యాయని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విరక్తి వచ్చిందని,ఎన్నికలు ఎప్పుడు జరిగినా డిపాజిట్లు గల్లంతవడం ఖాయమన్నారు.తాగునీటి లోటు,విద్యుత్ సమస్యలు,ఇవి రోజువారీ ప్రజల కష్టాలు.ఇటీవల రామంతపూర్,పాతబస్తీ ప్రాంతాల్లో జరిగిన ఘటనల్లో ప్రాణాలు పోయిన నిరపరాధులు ఇవన్నీ ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితాలని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రజలకు ముఖ్యమంత్రిగా కాకుండా ఢిల్లీ పర్యటనలకే పరిమితమైన సీఎం అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఆయన ప్రాధాన్యత ప్రజా సేవ కాదు కమీషన్లే అన్నారు.సమస్యలు పరిష్కరించలేని,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే,ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే కాంగ్రెస్ పాలన తెలంగాణకు అవసరం లేదని ఆయన తేల్చిచెప్పారు.ప్రతి సమస్యపై,ప్రతి వీధిలో ప్రజలతో కలిసి బీజేపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.




# ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపాల్ ఎన్. రేణుక

**పాతబస్తీ ఐటిఐలో రోబోటిక్స్ కోర్సుల్లో ప్రవేశాలకు 28వ తేదీ వరకు అవకాశం..**

రాజేంద్రనగర్,ఆగస్టు22(ప్రభాత ఉదయం)అధునాతన సాంకేతికతతో కూడిన విద్యను అందిపుచ్చుకుంటే ఉద్యోగం సాధించుకువడంతో పాటు ఉపాధి రంగాల స్థాపనకు దోహద పడుతాయని పాతబస్తీ తాడ్ బన్ వద్ద గల ఐటీఐ , అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ ఎన్. రేణుక అన్నారు.అందు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐలతో ఏటిసిలను స్థాపించి పేద విద్యార్థులకు ఆధునాతన సాంకేతిక విద్యను చేరువ చేసేందుకు కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆమె మాట్లాడుతూ...పాతబస్తీ ఐటిఐ మరియు ఏటీసీలో పదవ తరగతి ఉత్తీరులైన విద్యార్థులకు పలు వృత్తి, ఉపాధి విద్య కోర్సులతో పాటు పారిశ్రామిక రోబోటిక్స్ , డిజిటల్ తాయారీ సాంకేతిక నిపునత్వం కోర్సులో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు టెన్త్ క్లాస్ మెమో,బదిలీ సర్టిఫికెట్,బోనఫైడ్,ఆధార్ కార్డు,ఒక పాస్పోర్టు సైజ్ ఫోటోతో నేరుగా ఐటిఐకి వచ్చి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని,స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె చెప్పారు.ఈనెల 28వ తేదీ వరకు టాటా టెక్నాలజీస్ సంయుక్త ఒప్పందం మేరకు ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ , డిజిటల్ మ్యాన్ పాక్చరింగ్ టెక్నిషియన్ కోర్సులో చేరడానికి అవకాశం కలిస్తున్నట్లు తెలిపారు.అడ్వాన్స్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ డిజైనింగ్ టెక్నిషియన్,సిఎన్ సి మిషన్ టెక్నాషియన్, వర్చువల్ అనాలైసియ అండ్ డిజైనర్ - ఎఫ్ఎమ్(ఫినిట్ ఎల్మెట్ మెథడ్), మ్యాన్యుక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమెటిక్ టెక్నిషియన్, ఎలక్ట్రికల్ వెహికల్ మెకానిక్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.ఇలాగే రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండీషన్ మెకానిక్,ఎలక్ట్రిషియన్,ఎలక్ట్రానిక్ మెకానిక్,ఫిట్టర్,మచినిస్ట్, మోటర్ వెహికల్ మెకానిక్, ప్లంబర్,వెల్డర్,కుట్టు టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు ఆమె ఆసక్తి గల అభ్యర్థులు టెన్త్ క్లాస్ ఉత్తీర్ణులై ఉండాలని,ఏటీసీలో కోర్సు పూర్తి చేసుకునే విద్యార్థులకు భారత ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు టాటా సంస్థ ఉద్యోగ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.విద్యార్థులు ఏడాదీ,రెండేళ్ల కాల పరిమితి గలపై కోర్సులతో చేరే మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్.రేణుక కోరారు.

# విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి


కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి


విద్యార్థుల తో ముచ్చటిస్తున్న కృష్ణమోహన్ రెడ్డి


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## కె.టి దొడ్డి మండలం కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ను సందర్శించిన ఎమ్మెల్యే

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22(ప్రభాత ఉదయం) విద్యతోనే సమాజాభివృద్ధి చెందుతుందని అందుకోసం విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యావంతులను చేయాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల కేంద్రము పర్యటనలో భాగంగా కె.టి దొడ్డి మండలం కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్శించారు. కె.టి దొడ్డి మండల కె.టి దొడ్డి మండలం కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ను ఎమ్మెల్యే సందర్శించిన తరగతి గదిలోని విద్యార్థులు తో మాట్లాడి ఏ విధంగా చదువుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి సమస్యలు ఏమన్నా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా మధ్యాహ్నం భోజనము ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్కలెక్టర్ నర్సింగ్ రావు విద్యార్థులు తో కలిసి భోజనం చేశారు.అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం చేస్తూ భోజనం ఎలా పెడుతున్నారు అనే విషయాన్ని తెలుసుకోవడం జరిగింది. మంచిగా భోజనం రుచికరంగా ఉన్నది ప్రతిరోజు ఇదేవిధంగా విద్యార్థులకు నాణ్యత మైన భోజనము అందించాలని పోషక ఆహారాలతో కూడిన భోజనం పెట్టాలి ప్రిన్సిపాల్ గారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు ,మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు ఉరుకుందు, చంద్రశేఖర్, యుగంధర్ గౌడ్, వెంకన్న గౌడ్, ఆంజనేయులు నవీన్ రెడ్డి, టీచర్ గోవిందు, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్ సంతోష్ కు పూల మొక్క అందజేస్తున్న నూతన మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్


ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నూతన మున్సిపల్ కమిషనర్

## గద్వాల నూతన మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.వి జానకి రామ్ సాగర్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22(ప్రభాత ఉదయం)గద్వాల్ మున్సిపల్ కమిషనర్ గా జానకి రామ్ సాగర్ శుకవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.




## పెండింగ్ ప్రాజెక్టులపై సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు సాగించాలి:సీపీఐ

**జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22(ప్రభాత ఉదయం)జిల్లా ప్రాజెక్టుల పునర్నిర్మాణం కోసం,పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడం కోసం పోరాటాలు సాగిస్తామని జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు అన్నారు.ఈనెల 20 నుంచి 22వరకు మేడ్చెల్ జిల్లా లో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలలో శుక్రవారం జిల్లా ప్రజా రైతు సమస్యలు పెండింగ్ , పునర్ నిర్మాణ ప్రాజెక్టుల అంశాల పైన జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు చర్చల్లో పాల్గొని పలు సమస్యల పైన సిపిఐ గా పోరాటాలు సాగించేందుకు తీర్మానాలు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...జోగులాంబ గద్వాల జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 12 మండలాల్లో మహాసభలను ఏర్పాటు చేసి 12 మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే ఇతర ప్రజా సంఘాలను కార్మిక సంఘాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని మహాసభలో పేర్కొన్నారు.అలాగే జిల్లాలో ఉన్నటువంటి ప్రజా సమస్యలు రైతులు కార్మిక సమస్యలపైన ప్రధానంగా ప్రస్తావించడం జరిగింది. దీంతోపాటు సిడి పత్తి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు, మోసాలను సభ ముందు ఉంచారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలతో పాటు పెండింగ్ ప్రాజెక్టుల పైన కొత్తగా నిర్మాణం చేపట్టే ప్రాజెక్టుల పైన సిపిఐ పార్టీగా పోరాటాలు సాగించాలని రాష్ట్ర మహాసభ దృష్టికి సూచించారు దీంతోపాటు జిల్లాలో పార్టీ ప్రజాసంఘాలు రైతు సంఘాలు కార్మిక సంఘాల విద్యార్థి యువజన సంఘాల నిర్మాణం పైన భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యల గురించి ప్రస్తావించారు. అలాగే రాష్ట్రంలో దేశంలో జిల్లాలో ఉన్నటువంటి రాజకీయ అంశాలను మన సిపిఐ పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం ముందు ఉంచడం జరిగింది. భవిష్యత్తులో జోగులాంబ గద్వాల జిల్లాలో అన్ని సమస్యల పైన ఉద్యమాలు సాగిస్తామని తెలపడం జరిగింది.. ఈ మహాసభలో జోగులాంబ గద్వాల జిల్లా నుంచి పదిమంది ప్రతినిధులు పాల్గొనడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రతినిధులు గా రంగన్న, పెద్దబాబు ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)చెక్కు బౌన్స్ కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్షతోపాటు ఫిర్యాదుదారుడికి రూ.6 లక్షలు చెల్లించాలని గద్వాల కోర్టు అడిషనల్ ప్రథమ శ్రేణి జడ్జి పి.ఉదయ్ నాయక్ శుక్రవారం తీర్పు వెలువరించారు. ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల మేరకు.. గద్వాలకు చెందిన కె.ఇ. వంశీక్రిష్ణ వద్ద గద్వాల నివాసి మేదరిశివశంకర్ 2017లో రూ.3లక్షలు అప్పుగా తీసుకున్నాడు. తన వద్ద తీసుకున్న రూ.3లక్షలు తిరిగి ఇవ్వాలని కోరగా చెక్కు ఇచ్చాడు. దానిని బ్యాంకులో జమ చేయగా బౌన్స్ అయింది. మేదరిశివశంకర్ పై గద్వాల కోర్టులో కేసు దాఖలు చేయగా విచారణ కొనసాగింది. ఫిర్యాదుదారుని తరపున న్యాయవాది ఆకుల శ్యామ్ సుందర్ ఆధారాలు సమర్పించడంతో ఇరువర్గాల వాదనలు విన్న జడ్జి సదరు నిందితుడు మేదరి శివశంకర్ కు ఏడాది జైలు శిక్ష విధించారు. రూ 6 లక్షలు చెల్లించాలని తీర్పు వెలువరించారు.



పనుల జాతరలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

## పనుల జాతరను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం రాంబాబు**

జనగామ, ఆగష్టు 22 ( ప్రభాత ఉదయం): జిల్లా లోని రఘునాథపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసిన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం రాంబాబు తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పాల్గొని పనుల జాతర-2025 కార్యక్రమం ప్రారంభించారు.ఈ గ్రామసభలో.. ఆసక్తి గల లబ్దిదారులు పశువుల కొట్టాలు, వ్యక్తిగత సోక్ పిట్‌ల కోసం దరఖాస్తులను అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ..జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు (నరేగ) ఎంసిసి పనుల జాతరలో అర్హులైన వారందరూ తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. జాబ్ కార్డు లేని వారు పొందాలని, పనుల జాతర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే అర్హులైన లబ్ధిదారులు... పశువుల కొట్టాలు, మేకల షెడ్ లు,చెక్ డ్యామ్‌లు, పౌల్ట్రీ షెడ్‌లు మొదలైన పనులు చేపట్టేందుకు ఈ పనుల జాతర కార్యక్రమంలో మంజూరి పొందవచ్చునన్నారు.ప్రధానంగా మహిళల పాత్ర ముఖ్యమైనదని, మహిళా శక్తి సంఘాల ద్వారా కావలసిన పనులను చేపట్టవచ్చునని అన్నారు.వ్యక్తిగత సోక్ పిట్ లబ్ధిదారులు ముందుకు రావాలని మంజూరు చేస్తామన్నారు.అత్యధికముగా ఎక్కువ రోజులు పనిచేసి ఎక్కువ వేతనాలు పొందిన ఉపాధి హామీ కూలీలను , కార్మికులను అదనపు కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కోదండరాం ఎంపీడీవో జి శ్రీనివాసులు ఏపిఎం ఎల్ల స్వామి ఏపీఓ బి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆశా లు, సామాజిక సహాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


ప్రపంచ జానపద దినోత్సవాన్ని జరుపుకుంటున్న జనగామ జనగామ కళాకారులు

## జానపద కళలను పరిరక్షించాలి

జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు జి.కృష్ణ జనగామ, ఆగస్ట్ 22(ప్రభాత ఉదయం): జానపద కళలు, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు జి.కృష్ణ అన్నారు.శుక్రవారం జనగామ కేంద్రం గణేష్ వాడలో జరిగిన ప్రపంచ జానపద దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభినందన కల్చరల్ సోసైటీ అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జాతికి జీవనాళికైనా జానపద కళ కాపాడుకోవాలని, మరుగున పడుతున్న కళలను కళారూపాలను వెలికి తీసి భద్రపరిచి ఈనాటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనా ఉందని అన్నారు. జానపద కళలు జాతి సంపదగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెట్లోజు సోమేశ్వరా, చారి,లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,గొలుసుల ఎల్లయ్య, అంబాల శ్రీనివాస్ గౌడ్, గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంఘసేవకులు గోపాల శంకరయ్య యాదవ్‌కు నివాళులర్పించిన నాయకులు

చార్మినార్, ఆగస్టు 22(ప్రభాత ఉదయం)సంఘసేవకులు గోపాల శంకరయ్య యాదవ్ వర్ధంతి సందర్భంగా పాతబస్తీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. శుక్రవారం పాతబస్తి ఘన్సీబజార్ లో అన్నదాన కార్యక్రమం ఘన్సీబజార్ డివిజన్ పరిధిలో సిటీ కళాశాల వద్ద సంఘసేవకులు గోపాల శంకరయ్య యాదవ్వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో సీనియర్ బిజేపి నాయకులు శ్రీనివాస్ యాదవ్.కమల్ కిషోర్ శర్మ,వైభవ్ యాదవ్,శరత్ చంద్ర యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## కొత్తకోట మాజీ మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్ దంపతులను కలసిన యశోద హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కళ్యాణ్ రెడ్డి

కొత్తకోట, ఆగస్టు 22(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపల్ మాజీ తొలి చైర్మన్ పొగాకు సుకేషిని విశ్వేశ్వర్ దంపతులను యశోద ఆసుపత్రి ఆర్థోపెడిక్..హైటెక్ సిటీ డాక్టర్ ఎమ్.దోనూరు కళ్యాణ్ రెడ్డి (ఆర్థోపెడిక్ సర్జన్) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇకపై ప్రతి నెల 1, 3వ తేదీలలో కొత్తకోట విచ్చేసి ఎముకల వ్యాధులు,కీలు నొప్పులు , ఇతర ఆర్థోపెడిక్ సమస్యలకు ప్రత్యేక వైద్యం అందిస్తానని చెప్పారు.పట్టణ ప్రజల తరఫున డాక్టర్ డోనూర్ కళ్యాణ్ కి మాజీ మున్సిపల్ చైర్మెన్ పొగాకు సుఖేషిణి విశ్వశ్వర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## షోయబుల్ల ఖాన్ స్పూర్తితో మతోన్మాద వ్యతిరేక పోరాటాలు. ఆవాజ్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22(ప్రభాత ఉదయం) ప్రముఖ లౌకికవాది,కవి, స్వాతంత్ర సమరయోధుడు షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో మతోన్మాద వ్యతిరేక పోరాటాలు ముందుకు సాగించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో షోయబుల్ల ఖాన్ 77 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ప్రజలకు తన పత్రిక ద్వారా వెల్లడించిన లౌకికవాది షోయబుల్ల ఖాన్ అని అన్నారు. నాటి మతోన్మాదులు చేస్తున్న విభజన విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా తన కలం ద్వారా యావత్ తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి షాయబుల్ల ఖాన్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది మధుసూదన్ బాబు,సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ నాటి నిజాం నవాబు షోయబుల్లా ఖాన్ పత్రికలను నిషేధించినప్పటికీ, నిర్బంధాలు విధించినప్పటికి, భయపడకుండా తెలంగాణ సాయుధ రైతంగ పోరాటానికి దేశ స్వాతంత్రోద్యమానికి సంబంధించి అవిశ్రాంతంగా రచనలు చేశారని తెలిపారు.నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా రచనల ద్వారా తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసినందుకుగాను నాటి నిజం నవాబుల గుండాలు ఆయన కుడి చేతిని నరికి వేశారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత లౌకికవాదులను ప్రశ్నించే శక్తులను ఓర్వలేక భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వాస్తవ రూపంలోకి దాల్చిన అనేక పుస్తకాలను కేంద్ర ప్రభుత్వం నిషేధించిందని విమర్శించారు. షోయబుల్లా ఖాన్ స్ఫూర్తితో వాస్తవంశాలను సమాజానికి చెప్పడం కోసం మతోన్మాదానికి వ్యతిరేకంగా, పత్రికా స్వేచ్ఛకు అండగా, ప్రజలందరికీ తెలియజేయడం కోసం నిరంతరం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కన్వీనర్ రెహమతుల్ల,కూతుబ్, సీఐటీయు జిల్లా కార్యదర్శి వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ కూతుబ్, సాదుతుళ్ళ,టవర్ మక్బూల్, వివోఏ ల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి, గద్వాల దరూర్ కేటీ దొడ్డి మండలాల అధ్యక్షులు తిమ్మప్ప, శ్రీనివాస్, తిరుమలేష్,భీమేష్ సీతారాం భాస్కర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608